నేటి దినపత్రిక
సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
గురువారం | 15 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8



## చట్టాన్ని పరిరక్షించే అధికారులుగా పోలీస్ శాఖలో అడిగిడుతున్న ట్రైనీ కానిస్టేబుల్స్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 982 మంది అభ్యర్థులు




8 లో

### మహా జాతరకు అంకురార్పణ

### మాహా ఘట్టం ప్రారంభం

### లక్షలాదిగా వస్తున్న భక్తులు





# మండ మేలిగే... మేడారం వెలిగే

తాడ్వాయి ఫిబ్రవరి 14మేజర్ న్యూస్ సూర్య: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవాలు సమ్మక్క సారలమ్మల మహా జాతర ముందు సంప్రదాయ పద్ధతిలో జరుపుకునే మండమేలిగే పండుగ మేడారం, కన్నెపల్లిలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు.మహా జాతరకు రెండు వారాల ముందు జరిపే గుడి మెలిగే పండుగ అనంతరం మహా జాతరకు వారం ముందు జరిగే పండుగ మండ మెలిగే అంటారు. పండుగతో జాతరకు నంది పలకనుంది.ఈనెల 21 నుండి 24 వరకు మా జాతర జరుగునున్న నేపథ్యంలో మహా జాతరకు ముందు జరపడం ఆనవాయితీగా వస్తుంది.మండ మెలిగే పండుగ కోసం మిగతా 2లో..

---

## వైభవంగా గట్టమ్మకు ఎదురుపిల్ల పండుగ

### లక్ష్మీదేవరలతో తరలివెళ్లిన పూజారులు



8 లో

### అధికారులు విధి నిర్వహణలో

# ఒత్తిడికి గురి కావొద్దు

- పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేయాలి
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- సీఎం, రాష్ట్ర క్యాబినెట్ పర్యటనను విజయవంతం చేసిన అధికారులకు ధన్యవాదాలు



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్: ఉద్యోగ విధినిర్వహణలో ఒత్తిడికి గురికా వొద్దని సమాజంలోని వెనుకబడిన ప్రజల అభ్యున్నతి దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిగతా 2లో..



## మండ మేలిగే..
# మేడారం వెలిగే

మొదటి పేజీ తరువాయి..

వనదేవతల గద్దెలను పూజారుల కుటుంబాలు ఉదయం తలంటు స్నానం చేసి శుభ్రపరిచారు.మేడారం లోని సమ్మక్క గుడిని సమ్మక్క ప్రధాన పూజారి కృష్ణయ్య, మునిందర్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కన్నెపల్లిలోని సార్లమ్మ గుడి సార్లమ్మ పూజారి కాక సారయ్య ఆలయాన్ని శుభ్రపరచి ముగ్గులు వేసి అలంకరించారు. దీనితోపాటు ఏటూర్ నాగరం మండలం కొండాయిలోని గోవింద రాజుల గుడి మహబూబాద్ జిల్లా గంగారం మండలం పునుగొండ్ల లోని గోవిందరాజుల గుడి ఆలయాలను పూజ సామాగ్రిని శుద్ధి చేసి పూజలు నిర్వహించారు. మండ మేలిగే పండుగతో బుధవారం వనదేవతల ఆలయాలు శుద్ధిచేసి పసుపు, కుంకుమతో రంగురంగుల ముగ్గులు వేసి ఆలయాలను అలంకరించారు . మేడారంలోని గ్రామదేవతలైన బొడ్రాయి ఎర్రమ్మ పోచమ్మ పోతురాజులకు ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం గ్రామ రక్షణ కోసం మేడారం గ్రామంకు ఇరువైపులా బూరుగు చెట్టును ద్వజ స్తంబాలు ఏర్పాటు చేసి కోడి పిల్ల మామిడాకు తోరణాలు కట్టారు. బుధవారం రాత్రి పూజారులు జాగారం చేస్తారు. దీంతో లక్షలాదిగా తరలివచ్చి వనదేవతలను దర్శించుకుంటున్నారు.మహా జాతర ఇంకా వారం రోజులు ఉండగానే లక్షలాదిగా భక్తులు వస్తున్నారు.దీంతో మేడారం, జంపన్నవాగు, రెడ్డిగూడెం, ఊరటం, కొత్తూరు, కన్నెపల్లి తదితర ప్రాంతాల సందడిగా మారాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. కొంతమంది మహిళలు పూనకాలతో ఊగిపోతున్నారు. జంపన్న వాగు వద్ద నిర్మించిన బ్యాటరి అప్ ట్యాప్ వద్ద పవిత్ర స్నానాలు ఆచరించి మొక్కులు ఉన్నవారు తలనీలాలు సమర్పిస్తున్నారు. బంగారం బెల్లం కోళ్లను అమ్మవార్లకు మొక్కు చెల్లించుకుని కుటుంబ సభ్యులతో బంధువులతో విందు భోజనాలు ఆరగిస్తున్నారు. సమ్మక్క, సారలమ్మ,గోవిందరాజులు, పగిడిద్దరాజులు గద్దెల వద్ద తోపాటు గద్దల ప్రాంగణంలో హుండీ లను ఏర్పాటు చేశారు. మండమేలిగే పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ఎండోమెంట్ వైద్య ఆరోగ్యశాఖ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర విభాగల అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు,మునిందర్, కృష్ణయ్య, వసంతరావు,స్వామి దశరథం, అరుణ్ కుమార్ రమేష్, పూర్ణ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు విధి నిర్వహణలో
# ఒత్తిడికి గురి కావొద్దు



మొదటి పేజీ తరువాయి..

మిశ్రా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రాష్ట్రంలో నిర్వహించిన బదిలీల నేపథ్యంలో బదిలీ పై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీఓలకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించేందుకు మనం ప్రభుత్వ విధులలో చేరుతున్నామని , మనం ఎక్కడ పనిచేస్తున్నా ఎల్లప్పుడూ సమాజంలో చిట్ట చివరన ఉన్న పేదల జీవితంలో మంచి మార్పు తీసుకువచ్చే విధంగా విధులు నిర్వహించాలని, వెనుక బడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. మన విధినిర్వహణ సమయంలో ఎంతటి లక్ష్యం ఉన్నప్పటికీ ఎప్పుడు ఒత్తిడికి గురికాకుండా ఉండాలని, మనం ఒత్తిడికి గురి కావడం వల్ల దాని ప్రభావం కిందిస్థాయి సిబ్బందిపై పడి ఆశించిన మేరలో ఫలితాలు సాధించడం సాధ్యం కాదని కలెక్టర్ పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలో విధి నిర్వహణ సమయంలో అనేక ఇబ్బందులు లక్ష్యాలు ఎదురైనప్పటికీ వాటిని విజయవంతంగా అధిగమించామని అన్నారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా భారీ వరదలు 2 సంవత్సరాలు వచ్చినప్పటికీ, వాటినే తట్టుకుంటూ వీలైనంత మేరకు ప్రజలను రక్షించామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను జిల్లాలో పారదర్శకంగా శాంతియుతంగా నిర్వహించుకున్నామని అన్నారు. జిల్లాకు ముఖ్యమంత్రి , రాష్ట్ర క్యాబినెట్ అనేకమార్లు పర్యటించినప్పటికీ వాటిని విజయవంతంగా నిర్వహించుకున్నామని ఒత్తిడికి గురికాకుండా పనిచేయడం వల్లే ఇది సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆశిస్తున్నాని అన్నారు. బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్తున్న



జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పురుషోత్తం, అదనపు డి.ఆర్.డి.ఒ సురేష్, డి.ఎల్.పి.ఓ సుదీర్ కుమార్, తహసిల్దార్ లు మంజుల ,సుమన్, ఎంపిడిఓ లు అనిల్, అరుంధతి శంకర్, ఆంజనేయులు, నరసింహమూర్తి ,కృష్ణవేణి సురేందర్ లు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లాలో తమ అనుభవాలను తెలిపారు. అంతకుముందు బదిలీపై వెళ్తున్న అధికారులతో తమకు ఉన్న అనుభవాలను తెలియజేస్తూ అధికారులు వారి అభిప్రాయాలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ బదిలీపై వెళ్తున్న జిల్లా అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, జడ్పీ సీఈవో విజయలక్ష్మి సిపిఓ శామ్యూల్ డిపిఆర్ఓ శ్రీధర్ హార్టికల్చర్ అధికారి సంజీవరావు ఫిషరీస్ అధికారి అవినాష్ సంబంధిత అధికారులు, సబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాదుస్తులు పంపిణీ చేసిన కాసం రంజిత్ రెడ్డి




నెల్లికుదురు ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర స్థాయి33 వ సబ్ జూనియర్ బాల బాలికలకబడ్డీ జట్లనుఫిబ్రవరి 11నమండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపికచేయడం జరిగిందనిమండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు పిడుగు మురళి అన్నారు. బుధవారంమండల కేంద్రంలో విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారంకబడ్డీ పోటీలలో ఎంపికైనక్రీడాకారులకు రామన్నగూడెం గ్రామానికి చెందినకాంగ్రెస్ సీనియర్ నాయకులుకాసం రంజిత్ రెడ్డిక్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు. క్రీడాకారులకు దుస్తులుపంపిణీ చేస్తున్నందుకుప్రధాన కార్యదర్శి బొమ్మూజుఅనిల్,అసోసియేషన్ బాధ్యులు బిట్ల విజయ్,పులిరాజు,ఫైండ్ల సందీప్,పెరుమాండ్ల మహేష్,కొంపల్లి శ్రీశైలం మండల అసోసియేషన్తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## కస్తూర్బా పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎల్లవేళలా విద్యార్థులు చదువులో రాణించాలని బంగారు భవితకు చదువే ములధారమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు తేజస్విని, దేవిక, సుమలత, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్వతగిరి ఎంపీడీవోగా ఎం శంకర్



పర్వతగిరి( ఫిబ్రవరి 14) సూర్య న్యూస్: బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపీడీవో శంకర్ పర్వతగిరి మండల ఎంపీడీవో గా శంకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో సంతోష్ కుమార్ సూర్యాపేట జిల్లాకు బదిలీ కాగా, అతని స్థానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఎంపీడీవో గా పనిచేసిన శంకర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు . నూతన ఎంపీడీవోను అధికారులు అందరూ స్వాగతం పలికే శాలువాతో సత్కరించారు.

# హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

## కార్మిక సమ్మె జయప్రదానికి యాజమాన్యాలకు సమ్మె నోటీస్లు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె జయప్రదం చేయాలని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వ్యవసాయ గ్రేన్ మార్కెట్ కార్యదర్శి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కిరాణా వర్తక సంఘం, ఐరన్ అండ్ హార్డ్వేర్, ఫర్టిలైజర్ తదితర యాజమాన్యాలకు సమ్మె నోటీసు ఇచ్చారు.ఈ సందర్భంగా బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు,సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి,అఖిభిఇ ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్ లు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలను సవరణలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యతతో తిప్పి కొట్టాలని అన్నారు ఈరోజు ఢిల్లీలో జరిగిన రైతులపై దాడిని తీవ్రంగా ఖండించారు. రైతాంగం పోరాటం చేసిన క్రమంలో గతంలో కేంద్ర ప్రభుత్వం రైతంగానికి అండగా ఉంటామని చెప్పి ఆందోళనల విరమించిన పిదప ఇప్పటివరకు కనీసం మద్దతు ధర కోసం పార్లమెంటులో చట్టం చేయలేదని అందుకు రైతులు ఈరోజు ఢిల్లీ ముట్టడిస్తే వారిపైన బాష్పవాయు బలాలను ప్రయోగించి లాఠీచార్జి చేయడం తగదని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కందికొండ రాజు నాగులు జనార్ధన్ సురేష్౽ తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా ఘటనలో అమరులైన జవాన్లకు నివాళులు



తొర్రూర్ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ సూర్య: పుల్వామా ఘటనలో అమరులైన వీర జవాన్లకు తొర్రూర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి తోరూర్ శాఖ అధ్యక్షుడు పల్లె .కుమార్ ,ఎస్సీ మోర్చా మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అలిసేరి. రవిబాబు, జిల్లా నాయకులు కస్తూరి. పులేందర్ ,మంగళపల్లి. యాకయ్య ,పైండ్ల .రాజేష్ సిహెచ్ .విజయ్ కుమార్ ,కాగు. నవీన్ ,రాజ్ కుమార్ ,తాటి. జగదీష్ ,నడిగడ్డ .సందీప్ శివ, సాయి, శ్రీనాథ్ ,నాగేష్ నాయక్, సిహెచ్. శ్రీనివాస్ ,హరీష్, తదితరులు పాల్గొన్నారు.



# నిత్య ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరి

## ఎస్సై క్రాంతి కిరణ్

## ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసు బృందం

నెల్లికుదురు ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్(సూర్య): నేటి ఆధునిక సమాజంలోజరిగే నిత్య ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరి అనినెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో జాతీయ రహదారి రోడ్డుభద్రత మహోత్సవాలలో భాగంగా పోలీసులు విద్యార్థులతోకలిసి ఫ్లెక్సీలతోరాలి నిర్వహించారు. అనంతరం హెల్మెట్ లేని,సీటుబెల్ట్ లేనిప్రయాణికులను ఆపిఅవగాహన కల్పించారు. ప్రయాణం చేసేటప్పుడుచేసే పని తో పాటు, తన కుటుంబ సభ్యుల కోసంఆలోచించి హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఏఎస్ఐ వెంకటేశ్వర్లు,పోలీస్ సిబ్బందివెంకట్ రెడ్డి,శిరీష,వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన ఏల సుందర్

దేవరుప్పుల ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు సామాజిక సేవకులు ఏల సుందర్ దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ లో ఇటీవలే ఎస్ఐ గా నూతన భాధ్యతలు స్వీకరించిన ఎన్. చెన్నకేశవులు ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలపవాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ నాయకులు కారుపోతుల యాదగిరి తదితరులు ఉన్నారు.



## తిరుమల తిరుపతి దేవస్థానం సన్నిధిలో

# గండ్ర జ్యోతికి ఆత్మీయ సన్మానం

## శాలువాతో ఘనంగా సత్కరిస్తున్న కొడారి రమేష్ యాదవ్



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్ల పాపలతో కలకాలం నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకుంటూ..బిఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దైవసంకల్పంతో భూపాలపల్లి నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు పాదయాత్రగా వెళ్లి ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం అక్కడికి వెళ్లిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొడారి రమేష్ యాదవ్ గండ్ర జ్యోతిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముడుపు రవీందర్, నాయకులు గాజుల శ్రీనివాస్, పసరగొండ లక్ష్మయ్య, పసరగొండ స్వామి, ఇండిగ నర్సింగారావు, గాజుల శంకరయ్య, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## మొట్లపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్

## బ్యాంక్ సేవలను వినియోగించుకోండి

## బ్యాంక్ మేనేజర్ దిలీప్ కుమార్




మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మొట్లపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు 432వ బ్రాంచ్ ను ఏర్పాటు చేసినట్లు, గురువారం ఏర్పాటు చేయబోయే బ్యాంక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఛైర్మన్ వై శోభ, ప్రభుదాస్, రీజనల్ మేనేజర్ వేమూరి సాయి కృష్ణ, సీనియర్ మేనేజర్ రాజు విచ్చేయుచున్నారని బ్యాంక్ మేనేజర్ దిలీప్ కుమార్ తెలిపారు. గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు, మహిళా సంఘాలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని, రైతులకు క్రాఫ్ లోన్స్ మరియు హౌసింగ్ లోన్స్ ఇస్తామని, వినియోగదారులకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తామని, గురువారం ఏర్పాటు చేయబోయే బ్యాంక్ ప్రారంభోత్సవానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, రైతులు, మహిళలు తరలి రావాలని, అందరూ ఆహ్వానితులేనని, బ్యాంక్ లో జీరో అకౌంట్ ఖాతాలు తీసుకోవచ్చన్నారు.



# కన్నుల పండుగగా ముగిసిన కంఠమహేశ్వర స్వామి బోనాలు

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణం లోని ద్వారకపేట, సర్వాపురం గ్రామాల గౌడ సంఘాల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ కంఠ మహేశ్వర స్వామి బోనాలు కన్నుల పండుగగా ముగిసాయి.ఈ సందర్భంగా ఉమ్మడి గౌడ సంఘాల ఆధ్వర్యంలో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కు రేణుక ఎల్లమ్మ శేష వస్త్రంతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ కంఠ మహేశ్వర స్వామి బోనాల పండుగ సందర్భంగా ఈ నెల 8 న లింగాధారణ,9న సురమాంబ నాటకం,10 న పొలిమేర గ్రామ దేవతలకు తోరణాలు,11 న కంఠ మహేశ్వరునికి జలాభిషేకం చేశారని, ఈ కార్యక్రమాన్ని సినీ నటుడు, గౌడ ముద్దుబిడ్డ తల్వార్ సుమన్ గౌడ్ ప్రారంభించడం సంతోషకర మన్నారు. రేణుక ఎల్లమ్మ దశమ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించిన కంఠ మహేశ్వరుని బోనాల కార్యక్రమంలో గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్, జూలూరి హరిప్రసాద్



గౌడ్,మేరుగు సాయి కుమార్ గౌడ్,దిలీప్ గౌడ్, మచ్చిక సునిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గరిడే వెంకటేశ్వర్లు పార్థివదేహానికి నివాళులు

దేవరుప్పుల ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ సూర్య): మండలం లోని సీతారాంపురం గ్రామానికి చెందిన గరిడే వెంకటేశ్వర్లు (50) మంగళవారం సాయంత్రం మరణించగా బుధవారం వారి ఇంటికి వెళ్ళి వెంకటేశ్వర్లు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రతన్ జీ, కురుమ సంఘం అధ్యక్షుడు దూడల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లడే నరేందర్, లడే మల్లాజీ, తిమ్మాపురం ధర్మాజీ, పెద్ది సోమన్న, పెద్ది యాకన్న, యూత్ అధ్యక్షుడు పైండ్ల అనిల్, ఆలకుంట్ల వెంకటేశ్వర్లు, దుక్కిడి రాములు, దుక్కిడి రతన్, గరిడే భాస్కర్, గరిడే శ్రీధర్, సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ సాత్విక్, గ్రామస్థులు తదితరులు.

## రైతుకార్మిక ప్రజావ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

### ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు




నెల్లికుదురు ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్(సూర్య): దేశ రాజధానిలో ఢిల్లీలో రైతుల పట్ల అనువంశంగా ప్రసంగిస్తున్న దేశ ప్రధాని రైతుకార్మిక ప్రజావ్యతిరేక విధానాలను విరమించుకోవాలని ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని రామన్నగూడెంలో రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వం దానికి నిరసనగా అఖిలభారత రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత రైతు ఉద్యమ సమయంలో దేశ ప్రధాని రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని నిరసనంగా ఢిల్లీకి తరలివస్తున్న రైతులను అడ్డుకోవడం సరికాదన్నారు రోడ్డుమీద గుంతలు తవ్వడం ఇనుపకంచెలు వేయడం సిమెంటు నిర్మాణాలు చేపట్టడంసరికాదన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని మంత్రి కొడుకున అరెస్టు చేయాలని తదితర డిమాండ్లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని నిరసన కార్యక్రమాన్నిచేపట్టామని అన్నారు. దేశ ప్రధాని ఢిల్లీలో ఉత్తరాది రాష్ట్రాల రైతులకు కల్పిస్తున్న అవారోపణను అర్థంకాలను వెంటనే ఉపశమొరించుకోవలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు ఆసోద యాకూబ్,వీడియోస్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు తొట్టి హరీష్,ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు ఇరుగు నాగన్న,బండి శీను,పాశం యాదయ్య,బొంత యాకయ్య,చీకటి మల్లయ్య, రాజు,సంతు,సుర వీరస్వామి,బొల్లం లచ్చయ్య, కడారి వెంకటయ్య,పాశం రమేష్,రావుల సందీప్, పాశం శోభన్ బాబు,బండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్న
# కాంగ్రెస్ ప్రభుత్వం..!



**వైద్య పరీక్షల కోసం వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి**

**రోగుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి**

**వైద్యులు సమయపాలన పాటించాలి**

**విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు**

**పాలకుర్తిలో ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

పాలకుర్తి, పిభ్రవరి14 (మేజర్ న్యూస్ సూర్య): వైద్య రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వైద్య పరీక్షల కోసం వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.బుధవారం పాలకుర్తి మండల





కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించి కలియ తిరిగారు. వైద్యుల నమోదు పుస్తకం తనిఖీ చేసి క్లస్టర్ వైద్యుడు రవి రాథోడ్ ను ఆసుపత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య పరీక్షల కోసం వచ్చే ప్రజల అవసరాల నిమిత్తం కావల్సిన సదుపాయాల గురించి ఆరా తీసి వాటి ఏర్పాటుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో చెప్పి సహకరించేలా కృషి చేస్తాననితెలిపారు. అన్ని విభాగాల వైద్యులు సమయానికి హాజరు కావాలని విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి వైద్యరంగంలో మెరుగైన ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు.వారి వెంట వైద్య సిబ్బంది, బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి,బైరు భార్గవ్, కామారపు సునీల్, యాకూబ్ రెడ్డి, బొమ్మిశెట్టి ఎల్లేష్, పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులున్నారు.

# అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం

మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కేంద్రంలో బట్టు అంజయ్య భవన్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో అఖిలపక్షరాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిదులుగా పాల్గొన్న ఘనపురపు అంజయ్య సాదుల శ్రీనివాస్,మండల వెంకన్న,పెరుగు కుమార్ రాజ్ కుమార్,చిన్న చంద్రన్న,ఐలయ్య,దేవేందర్ లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కార్ అవలంబిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న బందులో భాగంగా ఈనెల16 జిల్లా బంద్ ను నిర్వహిస్తున్నామని బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ రైతాంగాన్ని కార్పొరేట్ లకు అప్పజెప్పడానికి కుట్రలు పన్నుతుందన్నారు. రోజురోజుకు నిత్యవసర సరుకులు ధరలు పెరిగిపోతున్నాయిని మోడీ మతం పేరుతో రాముని పేరుతో దేశంలో మూడవసారి అధికారంలోకి రావడానికి కుట్రలు చేస్తున్నారని 140 కోట్ల ప్రజలు ఏకమై రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపాలన్నారు మోడీ భారతదేశాన్ని ఒక రాజ్యాంగ ప్రకటించుకుని రాజులాగా చలామణి అవుదామని చూస్తున్నారన్నారు.దీనిని దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలని కార్మిక చట్టాలను మోడీ మారుస్తున్నాడని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వ్యాపారస్తులు ఉద్యోగస్తులు కార్మికులు విద్యాసంస్థలు,ఆర్టీసీ కార్మికులు ఆటో కార్మికులు చిరు వ్యాపారస్తులు ప్రజలందరూ భాగస్వాములై ఈ బందును



జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్,ఆకుల రాజు,కుంట ఉపేందర్,కొత్తపల్లి రవి,గుణగంటి రాజన్న,చింతకుంట్ల వెంకన్న,వెలుగు శ్రావణ్ లింగ్యా నాయక్,జగ్గన్న, పాపయ్య,అశోక్,బాబు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## మరిపెడ ఎస్‌హెచ్‌వో షేక్ తాహెర్ బాబా

మరిపెడ,ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్(సూర్య): వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మరిపెడ ఎస్ హెచ్ వో షేక్ తాహెర్ బాబా అన్నారు.రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం మరిపెడ ఎస్ఐ 1 తాహెర్ బాబా ఆధ్వర్యంలో మరిపెడ యువతతో కలిసి భద్రతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ తాహెర్ బాబా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సంగ్రాంసింగ్ పాటిల్ ఆదేశానుసారం వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్





వాడాలని, పెద్ద వాహనాలు తప్పని సరిగా సీట్ బెల్టు ధరించాలన్నారు.అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సరైన ధ్రువ పత్రాలు కలిగి ప్రయాణం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రోడ్డు నియమాలు అనుసరిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న వారికి మహబూబాబాద్ జిల్లా పోలీసుల తరుపున అభినందనలు తెలుపుతూ గులాబీ పువ్వులు, స్వీట్స్ ఇచ్చి వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సీరోల్ విజయ్ రాం, చిన్న గూడూరు ఎస్ఐ యూన్సీ,మరిపెడ పీఎస్ పీసీలు ఉమాకర్, క్రాంతి కుమార్, శ్రీను,నరేష్, మరిపెడ యూత్ పాల్గొన్నారు.

# కులాంతర వివాహాలను ప్రోత్సహిద్దాం

## కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్



కాటారం, ఫిబ్రవరి 14, మేజర్ సూర్య న్యూస్: సమ సమాజ నిర్మాణానికి కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహిద్దామని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో కులాంతర వివాహ అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ సమాజంలో మానవులంతా సమానమని, కుల, మాత తారతమ్యం లేకుండా జీవించాలని కోరారు. నేటి యువత సమాజంలో మంచి చెడులను తెలుసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం ప్రోత్సాహకం అందించాలని కోరారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రోత్సాహం అందించే జీవో నెంబర్ 12 ను సాధించిన ఘనత కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘానిదని పేర్కొన్నారు. కులాంతర మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకు కెవిపిఎస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. పెళ్లితోపాటు ప్రోత్సాహం కూడా అందే వరకు జంటలకు అండగా నిలబడతామని అయినా తెలిపారు. ఆదర్శ వివాహం చేసుకున్న నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



## మరిపెడ ఎంపీడీవోగా రేవతి బాధ్యత స్వీకరణ

మరిపెడ,ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎంపీడీవోగా గద్దె రేవతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన కేలోత్ ధన్సింగ్ ఖమ్మం జిల్లా ఇల్లందుకు బదిలీపై వెళ్లగా.. భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపాడులో విధులు నిర్వహిస్తున్న రేవతి బదిలీపై మరిపెడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. మరిపెడ మండల నూతన ఎంపీడీవోగా జి.రేవతి గారు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మరిపెడ ఎంపీపీ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రఘు, నరేష్, కార్యాలయ సూపరింటెండెంట్ శేషశయనం, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# మేడారం నూతన ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటాం

## ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 14,( మేజర్ న్యూస్ సూర్య ): ఆసియా ఖండం లోనే అతి పెద్ద జాతర అయిన, ఆదివాసీ శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర. ఈనెల 21.25వరకు జరిగే మహజతర సందర్భంలో, మేడారం జాతర ట్రస్ట్ బోర్డు కమిటీని ఏర్పాటు చేస్తున్న, నాటి నుండి నేటి వరకు ఈయొక్క మహాజాతరలో, పూర్తిగా ఆదివాసీల తోనే కమిటీని నియమించాలని,ఎన్నోఏళ్లుగా ఆదివాసీ ప్రజలు సంఘాలు ఎన్నిసార్లు ,విన్నవించినా ప్రభుత్వాలు నాటినుండి నేటివరకు, ఆదివాసీల డిమాండ్ పట్టించుకున్న సందర్భం లేదు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో (సీతక్క)నేను మీఆదివాసీ బిడ్డను,నేను ఎన్నికల్లో గెలిచాక పూర్తిగా మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీలో,ఆదివాసీలనే నియమిస్తా, అని గెలిసి మంత్రి అయ్యాక మాటతప్పారు అని అన్నారు.మంత్రి సీతక్క ఆదివాసీల మనోభావాలను పట్టించుకోకుండా, నియంత ధోరణితో ఉంటూ ట్రస్ట్ బోర్డులో లంబాడీలను,.గిరిజనేతరులను నియమించారు. వాస్తవానికి 11 .న ప్రమాణ స్వీకారం జరగాలి. కానీ ఓట్ల కోసం మెప్పు కోసం, లంబాడిలకు తలొగ్గి, లంబాడీల చేతులో కీలుబొమ్మగా, మారి నేడు సేవాలాల్ జయంతి రోజు 15 న



శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారంలో, ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణ స్వీకారం చేపిస్తున్నారంటేనే, ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను విస్మరించి, ఆదివాసీల మనోభావాలను దెబ్బతీస్తున్నారు అని అన్నారు. మంత్రి సీతక్క బేషరతుగా ఆదివాసీ, సమాజానికి క్షమాపన, చెప్పి ట్రస్ట్ బోర్డు కమిటీలో ఆదివాసీలనే నియమించి, 15 నాడు జరిగే ప్రమాణ స్వీకారంను రద్దు చేయాలని లేని పక్షణ అడ్డుకుంటామని, గతంలో 2017 మేడారంలో ఏం జరిగిందో, మళ్ళీ పునరుద్ధరణ జరగక తప్పదని ఆదివాసీ విద్యార్థి సంఘం ,రాష్ట్ర అధ్యక్షుడు సుమన్, ప్రభుత్వంను, బాధ్యత గల మంత్రులను హెచ్చరించారు.

## భాగస్వామ్య గ్రామీణ తులనం నిర్వహణ



కేసముద్రం, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, అమీనాపురం గ్రామపంచా యతీ ఆవరణలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీకి సంబంధించిన అగ్రికల్చరల్ కాలేజ్ వరంగల్ స్టూడెంట్స్ ఆర్ఏడబ్ల్యు ఈపి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాయికిరణ్, సాయి అరవింద్,వేణు, శ్రీనివాసులురెడ్డిలు పీఆర్ఏ (భాగస్వామ్య గ్రామీణ తులనం)అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అమీనాపురం గ్రామంలో వివిధ ప్రభుత్వ భవనాలను ప్రజలకు ఉపయోగపడే వనరులను చిత్ర రూపంలో రంగులతో ప్రదర్శించారు. అలాగే అమీనాపురం గ్రామంలో పంటల వివరాలను,వివిధ పంటల సాగు గుణంకాలను,నీటి వనరులను గ్రామానికి సంబంధించిన విషయాలతో పాటు జనాభా, నేల రకముల ను,చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు,రైతులు బొబ్బల యాకుబ్ రెడ్డి, ఆరిధ్రవు శ్రీనివాస్,యార రమేష్,సామ సుధాకర్, పోతుల రవి,ఇతర రైతులు పాల్గొన్నారు.

## గూడూరు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఈ వీరస్వామి



గూడూరు ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ (సూర్య) : ఎంపీడీవోల బదిలీల కార్యక్రమంలో భాగంగా గూడూరు నూతన ఎంపీడీవోగా నియమితులైన ఈ వీరస్వామి బుధవారం రోజున పదవీ బాధ్యతలను చేపట్టారు ఈ సందర్భంగా ఎంపీడీవో సిబ్బంది ఇమామ్, నాగరాజు, బన్సీలాల్,సదయ్య, వీరేందర్,ప్రసాద్, ఉవారిని శాలువాతో సన్మానించారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా..!

### అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

### పాలకుర్తి నూతన మండల అభివృద్ధి అధికారిగా ఆవుల రాములు



పాలకుర్తి, ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్ సూర్య ): పాలకుర్తి నియోజకవర్గ కేంద్ర మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా ఆవుల రాములు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఎంపిడివో గా పనిచేస్తూ పార్లమెంట్ ఎన్నికల బదిలీలలో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పాలకుర్తిలో విధుల్లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సహకరించాలని కోరారు.

## బానోత్ రవిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



కేసముద్రం, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బడి తండాకు చెందిన బ్యాంక్ ఉద్యోగి బానోతు రవి ఇటీవల గూడూరు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రవి ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బైతుడు రవిని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తేరాల వీరభద్ర రావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు రావుల మురళి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దామర కొండ ప్రవీణ్ కుమార్,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నరసయ్య,గోపా డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,బానోత్ బాలు నాయక్, విజయ్ నాయక్, రమేష్ తదితరులు ఉన్నారు.

## స్వయం ఉపాధితో ఆర్థికా స్వలాభం

### భారాసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి



మరిపెడ,ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్(సూర్య):స్వయం ఉపాధితో ఆర్థిక స్వలాభం పొందుతారని, అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అవసరమైన వ్యాపార ఏర్పాటుతో గ్రామీణులకు కూడా సౌకర్యంగా ఉంటుందని భారాసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండలం పురుషోత్తమయా గూడెం స్టేజీ మీద ఉల్లేపల్లి గ్రామానికి చెందిన చిర్రబోయిన విజయ్ ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ షాపును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పి దుర్గయ్య, శ్రీనివాస్, ఎం కళాధర్, రామ్మూర్తి, మాజీ సర్పంచులు చిర్రబోయిన ప్రభాకర్, భూక్య సేవ్యానాయక్, పెద్దబోయిన జనార్ధన్, లూనవత్ వీరమల్లు, నాతి కృష్ణ, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, మోర పెద్ద వెంకన్న, వెంకన్న, చిన్న వెంకన్న, సత్యనారాయణ,వంకాయలపాటి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ సీఐగా హతిరాం నాయక్




మరిపెడ,ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్ (సూర్య):మరిపెడ సర్కిల్ కార్యాలయ నూతన వర్తులాధికారిగా బి.హతిరాం నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ మల్టీజోన్ 1 నుంచి ఇక్కడికి బదిలీపై రాగా ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన ఎల్ రాజు మల్టీజోన్ 1కు వెళ్లారు.



## ఉప ఆరోగ్య కేంద్రాల తనిఖీ

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి14,మేజర్ న్యూస్ (సూర్య): అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప ఆరోగ్య కేంద్రాలు గల, గూడూరు 2, భూపతి పేట, టీకా కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అంబరీష్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 12 వారాల లోపు గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలని, మొదటి రెండు చెక్ అప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ మూడు, నాలుగు పరీక్ష పరీక్షలను, టార్గ్ ఫెసిలిటీ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో, స్త్రీ వైద్య నిపుణురాలు చెక్ చేసి స్కానింగ్ చేయబడునని సాధారణ ప్రసవాలు అన్ని కూడా గవర్నమెంట్ హాస్పిటల్ లో జరగాలని, రక్తహీనత ఉన్నచో ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను ఇవ్వాలని అన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలో పిల్లలందరికి కూడా 100% టీకాలు ఇప్పించాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా 30 సంవత్సరాల పైబడిన వారందరినీ కూడా, బీపీ షుగర్ క్యాన్సర్లను స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలని తదుపరి, నమోదు చేయించుకున్న తర్వాత, క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. 9 నెలలు నుండి 5 సంవత్సరాల లో పిల్లలందరికి కూడా విటమిన్ ఏ ద్రావణం తాగించాలని, దీనివల్ల పిల్లలకు కంటి వ్యాధులు రాకుండా కాపాడునని, ఈ కార్యక్రమం,19-02-2024 వరకు క్యాంపెం ఋన్ జరుగునని దగ్గర్లో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సంప్రదించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శలో వైభవంగా వసంత పంచమి వేడుకలు




కాటారం, ఫిబ్రవరి 14, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్లో బుధవారం సరస్వతి మాత పూజలు వైభవంగా జరిగాయి. వసంత పంచమిని పురస్కరించుకొని వేద పండితులు సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహింపజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ హై స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, వేద పండితుడు శివ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసముద్రం నూతన ఎంపీడీవోగా సుభాషిని



కేసముద్రం,ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల నూతన ఎంపీడీవో గా సీహెచ్ సుభాషిని బుధవారం విధులలో చేరారు.ఇంతకు ముందు కేసముద్రం ఎంపీడీవో గా విధులు నిర్వహించిన రవీందర్ రావు బదిలీపై ఖమ్మం జిల్లాకు వెళ్లగా, ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండల ఎంపీడీవో గా విధులు నిర్వహించిన సుభాషిని బదిలీపై వచ్చి కేసముద్రం ఎంపీడీవో గా విధులలో చేరగా కార్యాలయ సిబ్బంది, టైపిస్ట్ కృష్ణ కుమార్ ఎంపీడీవో సుభాషిణికి స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

### జన్వాడ బాధితులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం

## నిందితులను కాపాడే విధంగా వ్యవహరించడం సిగ్గు చేటు

### బీఎస్పీ పార్టీ ములుగు జిల్లా ఇంచార్జ్ పసులాది ముఖేష్

గోవిందరావుపేట, ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్ సూర్య): చేవెళ్ల నియోజకవర్గం లోని జన్వాడ గ్రామంలో క్రిష్టియన్ మైనారిటీ దళితులపై గుండాలు దాడి చేస్తే బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అక్రమ అరెస్టు బిఎస్పి ములుగు జిల్లా ఇన్చార్జ్ పసులధి ముఖేష్ ఖండించారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ జన్వాడ క్రిస్టియన్ సోదరులపై దాడికి నిరసనగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని, మైనార్టీ దళితులపైన ఆర్ఎస్ఎస్, బిజెపి, గుండాలు దాడి చేసిన వారిని ఇప్పటివరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయకుండా చోద్యం చూస్తున్న ప్రభుత్వ తీరు సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని ముఖేష్ అన్నారు. తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపాలని కోరారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా పెద్ద ఎత్తున రాస్తారోకోలు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైన రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి తక్షణమే విచారణ జరిపించి నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మత మైనారిటీలకు రోజు రోజుకు రక్షణ లేకుండ పోతుంది. ఈ దాడులు ఆగాలంటే రాజ్యాధికారమొక్కటే మార్గమని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీల ప్రజలు చైతన్యం కావాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో



ఈ అగ్ర వర్ణ పార్టీలకు రాజకీయ సమాధి చేయాలి, అప్పుడే ఇలాంటి దాడుల అగుతాయి అని ములుగు జిల్లా ఇంచార్జీ పసులది ముఖేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు కోగిల అజయ్ కుమార్, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ సంగీ సందీప్, గోవిందరావు పేట సెక్టార్ అధ్యక్షుడు సంగి శివ, బీవీఎఫ్ మండల కన్వీనర్ గడ్డం ప్రవీణ్ , ఇల్లందుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన

మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని 36 వార్డులో ఘనంగా శ్రీ లలితా దేవి,శివలింగ నంది మహా గణపతి,సుబ్రహ్మణ్య స్వామి,నవగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మాలోత్ కవిత,ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావు,చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి,కమిషనర్ ప్రసన్న రాణి,సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న పాల్గొని వారు మాట్లాడుతూ దేవతామూర్తుల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారని కొనియాడారు భవిష్యత్తులో శ్రీ నాగేంద్ర స్వామి గుడి అభివృద్ధికి చేయూతనందిస్తానన్నారు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.భక్తులందరూ శ్రద్ధ భక్తులతో దేవతామూర్తు ల ఆశీర్వాదాలు అందుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు స్థల సేకరణ చేసి దేవాలయ అభివృద్ధికి స్థల బహుకరణ చేసినందుకు సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమానికి విరివిగా విరాళాలు ఇచ్చిన దాతలను మరియు సేకరించిన ఎంతో కృషిచేసిన నాగేంద్ర దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందించారు వారి చొరవను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డేగల సత్యనారాయణ,నీలం శ్రీనివాస్,గుడిబోయిన గోపి,గుంటి శ్రీధర్ గసికంటి వెంకటేశ్వర్లు,గుడిబోయిన



మాధవ్ విద్యాసాగర్,బట్టు అంజయ్య,నీలం నరేందర్ ప్రసాద్, లక్ష్మీనారాయణ వెంకట రామ నరసయ్య, వెంకటరమణ,చారీ,సింగం విష్ణు,గానం శ్యాంప్రసాద్ భారత రమేష్ గోపాల్ అరవింద్ నూతన్ కార్తీక్ కౌశిక్ పెరుగు కుమార్,చింత కుట్ల వెంకన్న,నక్క నాగార్జున, గౌతం ప్రీతం,వెతుకు కుమార్ బాలు జీవన్,హేమంత్ ఓం సాయి పాల్గొన్నారు.





# శ్రీ సద్గురు సేవాలాల్ మహరాజ్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

### ముఖ్య అతిథులుగా పాల్గొననున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే దొంతి

### సేవాలాల్ ఉత్సవ కమిటీ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): శ్రీ సద్గురు సేవాలాల్ మహరాజ్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొననున్నారని సేవాలాల్ ఉత్సవ కమిటీ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ బుధవారం తెలిపారు. నేడు గురువారం ఉదయం 10 గంటలకు నర్సంపేట పట్టణంలోని మాదన్న పేట రోడ్డులో గల సేవాలాల్ గుడిలో జరిగే గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు ముఖ్య అతిథిలుగా హాజరవుతున్నారన్నారు. అలాగే జిల్లా



జాయింట్ కలెక్టర్, ఏసీపీ, ఆర్డీఓ, సీఐ లు, అన్నీ మండలాల తహసిల్దార్లు, ఎంపిడివోలు, ఎస్ఐలు విచేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మండల నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,ఆయా గ్రామాల అధ్యక్షులు,తాజా మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అన్ని గ్రామాల గిరిజన సోదరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం

టేకుమట్ల ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గరిమిళ్ళపల్లి లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం అంగన్వాడి మొదటి సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ సరోజ ముఖ్యఅతిథిగా హాజరై అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ టీచర్లు ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్ కు పంపించాలని, అంగన్వాడి సెంటర్ లో ప్రతి నెల పిల్లల బరువు చూస్తూ పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత పాటు, ఆటపాటలతో పాటు విద్యను అందించడం జరుగుతుందని, అంగన్వాడి సెంటర్లో చిన్నపిల్లలను శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందే విధంగా తగు జాగ్రత్తలు పాటిస్తూ అంగన్వాడీ టీచర్లు బాధ్యతగా విద్యాబోధన చేస్తారని, ప్రతి గర్భిణీ, బాలింతలు అంగన్వాడి సెంటర్ కి వచ్చి ప్రతిరోజు భోజనం చేసి వెళ్లాలని, గర్భిణీ ప్రతిరోజు అంగన్వాడి సెంటర్ కు ఇంటి నుండి నడిచి రావడం వల్ల శరీర కదలికలు జరుగుతాయి కాబట్టి కడుపులో బేబీ కదలిక ఎక్కువ ఉండటం వల్ల ఎదుగుదల ఎక్కువ ఉంటుందని, ప్రతి పిల్లవాడికి ఆరోగ్య పరీక్షలు చేస్తూ వారి వయసుకు తగిన వ్యాధినిర్క టీకాలను



ఇప్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, ఆశ కార్యకర్త రమా, అంగన్వాడి టీచర్ విజయమ్మ, అంగన్వాడి ఆయా సుస్మిత, గర్భిణీలు బాలెంతులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌కు ఆర్డిఎఫ్ విద్యార్థుల ఎంపిక



పర్వతగిరి (ఫిబ్రవరి 14) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని ఆర్ డి ఎఫ్ రోళ్ళ కల్ పాఠశాల కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఈనెల 11 వ తారీఖున వైజాగ్ లో జరిగిన శాటోకాన్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్- 2024లో పాల్గొని అందులో 3 గోల్ మెడల్, 4 సిల్వర్, 1బ్రౌన్జ్ మెడల్ సాధించడం జరిగింది అంతేకాకుండా అ.అభినవ్, ఒ.వివేకులు ఏప్రిల్ 26న దుబాయిలో జరిగే ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ కు ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం భాష బోయిన రాములు వారిని అభినందిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతోపాటు అదనపు స్కిల్స్ కూడా అవసరం కాబట్టి మన ఆర్డీఎఫ్ స్కూల్స్ లో ఇలాంటి అదనపు స్కిల్స్ కు కూడా ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది కావున ఇలాంటి అవకాశమును ఉపయోగించుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని వారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరాటే పీఈటి ఆ.రమేష్ అసిస్టెంట్ హెచ్. ఎం ఉ.రమేష్ ప్రైమరీ ఇంచార్జ్ ఒ.బాలరాజ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పూర్వ విద్యార్థులు



పర్వతగిరి (ఫిబ్రవరి 14) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బాసాని దేవిక నగేష్ ల కూతురు వాసవి వివాహానికి పూర్వ విద్యార్థులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరందరూ పర్వతగిరి హై స్కూల్ ఎస్ఎస్సి బ్యాచ్ 96-97 పూర్వ విద్యార్థులు. నూతన వధూవరులకు బహుమానాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకుడు వీరస్వామి. యాకుబ్ పాషా రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు

### తిమ్మరాయిన్ పహాడ్ కాంగ్రెస్ నాయకుల సస్పెన్షన్ ఎత్తివేత

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని తిమ్మరాయిన్ పహాడ్ గ్రామ కాంగ్రెస్ నాయకుల ఇద్దరి సస్పెన్షన్ ను ఎత్తివేసినట్లు చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ బుధవారం తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ తిమ్మరాయిని పహాడ్ గ్రామ కాంగ్రెస్ నాయకుల మధ్య సయోధ్య కుదిర్చి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పూదోట దాసయ్య, పూదోట నవీన్ ల పైన కాంగ్రెస్ గ్రామ పార్టీ వేసిన సస్పెన్షన్ ని ఎత్తివేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో విబేధాలు లేకుండా అందరూ కలిసి పార్టీ అభి వృద్ధికి కృషి చేసి గ్రామ అభి వృద్ధిలో భాగస్వామ్యం అయ్యేవిధంగా చూడాలని ఆయన సూచించారు.

# చట్టాన్ని పరిరక్షించే అధికారులుగా పోలీస్ శాఖలో అడిగిడుతున్న ట్రైనీ కానిస్టేబుల్స్

**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 982 మంది అభ్యర్థులు**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ప్రజలకు నిరంతరం సేవలు అందించాలి**

**వరంగల్ కలెక్టర్ పి. ప్రావిణ్య**

**నియామక ఉత్తర్వులు అందుకునేందుకు**

**హైదరాబాద్‌కు వెళ్లిన ట్రైనీ కానిస్టేబుల్స్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్: చట్టాన్ని పరిరక్షించే అధికారులుగా ట్రైనీ కానిస్టేబుల్స్ పోలీస్ శాఖలో అడిగిడుతున్నారని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకు నేందుకు ట్రైనీ కానిస్టేబుల్స్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి అధికా






రులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యలు ఎంపికైన ట్రైనీ కానిస్టేబుళ్ల అభ్యర్థులకు పచ్చ జెండా ఊపి ట్రైనీ కానిస్టేబుళ్లను బస్సుల్లో హైదరాబాద్ కు తరలించే కార్యక్రమాన్ని పారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 982 మంది అభ్యర్థులు ఉన్నారని ఇందులో సివిల్, ఏఆర్, స్పెషల్, ఎక్సైజ్, జైలు వార్డన్స్ , పోలీస్ ఐటీ కమ్యూని కేషన్ లకు చెందిన వారు ఉన్నారని కమిషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడంతో పాటు ప్రజలకు నిరంతరం సేవలందించాలని చెప్పారు. విజయవంతంగా శిక్షణ పూర్తిగా చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ , హనుమకొండ అడిషనల్ కలెక్టర్లు అశ్వనీ తానాజీ వాకిడి, రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్ల , అదనపు డి సిపిలు సంజీవ్, ఏసీపీలు సురేంద్ర, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు



# ధర్మసాగర్ మండలానికి నూతన తహసిల్దార్ ప్రణవ్ కుమార్

ధర్మసాగర్ ఫిబ్రవరి 14( సూర్య న్యూస్) : దర్మసాగర్ మండలానికి బదిలీపై వచ్చిన డిప్యూటీ తాసిల్దార్ ప్రణయ్ కుమార్ ని మరియాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిశాలువతో సన్మానించిన ముంజ వెంకటరాజూ గౌడ్ రిటైర్డ్ పిఎస్ హెచ్ఎం గ్రామం ముప్పారొ మండలా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు మహాత్మ జ్యోతిరావు పూలే అవారడ్స్ గ్రహీత రాష్ట్ర అధ్యక్షులు తెలుగు నాడు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం తెలంగాణ మరియు దేవునుర్ మాజీ ఎంపిటిసి పొడిశే ట్టి ప్రభు దాస్ , క్యాతంపెల్లి మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ చడా నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గట్టమ్మకు ఎదురుపిల్ల పండుగ



ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్) మేడారం మహాజాతరకు ముందు జరిగే మండమెలిగే పండుగ రోజున ములుగు గట్టమ్మకు ఆదివాసీ నాయకపోడ్ లు నిర్వహించే ఎదురు పిల్ల పండుగ బుధవారం వైభవంగా జరిగింది. ఆదివాసీ సాంప్రదాయాల నడుమ డోలు వాయిద్యాలతో కులదైవాలైన లక్ష్మీదేవరలను ప్రత్యేక నృత్యాలు చేస్తూ డోలు వాయిద్యాలతో వేడుకలు నిర్వహిస్తూ ములుగు నుంచి గట్టమ్మ తల్లి ఆలయం వరకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. మొదటి మొక్కుల తల్లి గట్టమ్మకు నాయకపోడ్ పూజారులు బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఈ తతంగం ఆసాంతం అబ్బురపరిచింది. జిల్లాల్లోని రొయ్యూరు, సింగారం, బూర్గుపేట, చల్వాయి, పత్తిపల్లి, వెంకటాపూర్, సీతారాంపురం, ఏటూరునాగారం, కమలాపూర్, వీరాపూర్, ముప్పనపల్లి, కడేకల్ తదితర గ్రామాల నుంచి నాయకపోడ్‌లు లక్ష్మీదేవరలతో తరలివచ్చారు. ములుగులోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి అంతా కలిసి భారీ ర్యాలీగా గట్టమ్మతల్లి చెంతకు బయలుదేరారు. 14 లక్ష్మీదేవరలను ప్రత్యేకంగా అలంకరించి నృత్యాలు చేస్తూ వెళ్లిన నాయకపోడ్లు సంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారిని కొలిచారు

## - గట్టమ్మకు యాట మొక్కులు..

నాయకపోడ్ మహిళలు ములుగు నుంచి గట్టమ్మ వరకు 3 కిలోమీటర్ల మేర కాలినడకన 70బోనాలతో తరలివెళ్లి తల్లికి నైవేద్యాన్ని సమర్పించారు. ప్రధాన పూజారి కొత్త సదయ్య ఆధ్వర్యంలో పూజా సామగ్రిని వెదురు బుట్టలో తీసుకువెళ్లి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరె, సారె, గాజులు పెట్టి, ఒడిబియ్యం పోశారు. ఎదురుపిల్ల పండుగ సందర్భంగా యాటపోతుల మొక్కులు చెల్లించారు. అంతకుముందే గట్టమ్మ పక్కనే ఉన్న సమ్మక్క,



సారలమ్మ గద్దెలవద్ద సమీప అడవుల నుంచి తీసుకువచ్చిన కంకవనాన్ని ప్రతిష్ఠించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆదివాసీ సేవాసంఘం నాయకపోడ్ సంఘం నాయకులు, వారి కుటుంబ సభ్యులు సుమారు 1500లమంది తరలివచ్చారు. అనంతరం ఆదివాసీల సమ్మేళనం కార్యక్రమాన్ని గట్టమ్మ సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, ఆకుల మొగిలి, అరిగెల సమ్మయ్య, ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన దయానంద స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జైలర్ కూన ఆనంద్, రాష్ట్రనాయకుడు పసుల బుచ్చయ్య, నాయకపోడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, గంటమూరి భాగ్యలక్ష్మి, గొట్టెం భూమయ్య, మందపల్లి భాస్కర్, దబ్బ శీను, మాజీ సర్పంచ్ లు బత్తుల లక్ష్మి, చేర సారంగం, పాలెం యాదగిరి, కోట నర్సింహం, చిర్ర రాజేందర్, కూన శివరాం తదితరులు పాల్గొన్నారు

